# వెండకంబం

అవధానుల విజయలక్ష్మి



సంధ్య చీకట్లు ముసురు కొంటున్నాయి.

"ఈయనింకా రాలేదేమిటి చెప్మా!" అనుకొంది సుశీల వీధి గది కిటికీలోంచి రోడ్డు మీదికి చూపు సారిస్తూ.

అల్లంత దూరంలో నీరసంగా సైకిలీడ్చు కొంటూ వస్తున్న గోపాలాన్ని చూడగానే తేలిగ్గా శ్వాస వదిలింది.

కిటికీ దగ్గర్నుంచి వెళ్లి తలుపు తీసింది. గోపాలం సైకిల్ని గది ముందున్న చిన్న వరండాలో పెట్టేసి లోపలికొచ్చి అక్కడున్న చెక్క కుర్చీలో అలసటగా వాలిపోయాడు. అతని మొహం చూడగానే తెలిసిపోయింది వెళ్ళిన పనేమయిందో.

"ఏమండీ ఎక్కడా అప్పు దొరకలేదా ?" ఆశగా అడిగింది అతను లేదంటాడని తెలిసినా

"తెలిసిన వాళ్ళందర్నీ అడిగాను సుశీ! ఇప్పటికే సగం మంది స్నేహితుల దగ్గర అప్పు చేసేశాను. వెలాఖరు రోజులు కదా! అందరి దగ్గరా జేబులు ఖాళీయే" దిగులుగా చెప్పాడు

నిట్టూర్పు నణుచుకొంది సుశీల

"అత్తయ్యగారి మందులయిపోయి అప్పుడే వారంరోజులకి పైనే అయిపోయింది. డాక్టరు చెప్పినట్లు మనం టానిక్కులూ, పళ్లూ, పాలూ కూడా ఇవ్వకపోతే ఎలాగండీ!" వణుకుతున్న గొంతుతో అంది సుశీల

ఆమె వైపు చూడానికి మొహం చెల్లనట్లు వెనక్కు తిరిగి చొక్కా విప్పి మేక్కు తగిలించే పనిలో మునిగిపోయాడు గోపాలం

గదిలోకి పరుగెత్తుకొచ్చింది ఆరేళ్ల పాప.

"అమ్మా ఇవాళైనా మజ్జిగన్నం పెడతావా లేవా? రోజూ ఆ వెధవ చారూ అన్నం చికాకేస్తోంది" బుంగమూతి పెట్టి గట్టిగా అంది

చప్పున పాప నోరు మూసేసింది సుశీల. కాని ఆ మాటలు ఎవరికైతే వినపడ కూడదనుకొందో వారికి వినపడనే వినపడ్డాయి — పక్కగదిలో నులక మంచం మీద పడుకొన్న పార్వతమ్మ నిట్టూర్చింది

"మా పాప మంచిది కదూ! ఇవాళ ఎంచక్కా చారూ అన్నం తినేస్తుందట. ఇవాళ కొత్తిమీర, ఇంగువ వేసి ఎంత బాగా పెట్టాననుకొన్నావ్! నీకు బాగా నచ్చుతుంది రేపట్నించి మజ్జిగ వేస్తానుగా" పాపని దగ్గరకు తీసుకొని బుజ్జగిస్తూ అంది

"ఫో అమ్మా వారం రోజుల్నుంచి ఇలాగే అంటున్నావ్! ఇవాళ మా టీచరేమందో తెలుసా! 'నీకు మీ అమ్మ సరిగా తిండి కూడా పెట్టదేంటి ఇంత సన్నగా ఉన్నావు! రోజూ పాలు తాగు' అంది తెలుసా! నువ్వేమో మజ్జిగైనా పొయ్యవు మా స్కూల్లో పిల్లలందరూ నా బట్టల్ని చూసి ఎంత వెక్కిరిస్తున్నారో తెలుసా! నాకివాళ బోల్డు ఏడుపొచ్చింది" ఏడుపు గొంతుతో గబగబా చెప్పేసింది పాప

సుశీల గాభరాగా చూసింది పక్కగదిలో అత్తగారికి ఈ మాటలు వినబడకూడదు!

"ష్ మెల్లిగా మాట్లాడమ్మా! అవతలి గదిలో నాయనమ్మ పడుకొన్నారు"

పాప కోపంతో కాళ్లు తపతప కొట్టుకొంటూ బయటకు పరుగెత్తింది

సుశీలా, గోపాలం ఒకరి మొహం ఒకరు చూసుకొన్నారు మనస్సులో సుళ్ళు తిరిగే బాధని అణిచేసుకోడానికా అన్నట్లు ఇద్దరూ ఒక్కసారే నిట్టూర్చారు

సుశీల గది బయటకు నడిచింది — అత్తగారికి భోజనం పెట్టడానికి.

వంటింట్లో పీటవేసి తళతళ తోమిన ఇత్తడి గ్లాసుతో నీళ్ళు పెట్టింది ఆ తర్వాత

కిడగ్గదిలోని పాతచెక్క బీరువా లోంచి వెండికంచం తీసి పైటతో తుడిచి వంటింట్లో పీట ముందు పెట్టింది

"అత్తయ్యా భోజనానికి లేవండి" అంది మృదువుగా అత్తగారు పడుక్కొన్న మంచం దగ్గరికొచ్చి

నీరసంగా లేచి కూర్చుంది పార్వతమ్మ. ఆవిడ రెండు భుజాల కింద చేతులు వేసి వంటింట్లోకి నడిపించు కెళ్ళింది సుశీల.

వంటింట్లో పీటమీద కూర్చొందిక్కూడా ఓపిక లేనట్లు గోడకి నీరసంగా చేరబడి పోయింది పార్వతమ్మ సుశీల వేడి వేడి అన్నం రెండు గరిటెలు కంచంలో వడ్డించి చారు పోసింది

అన్నం కలుపుకొని ముద్ద నోట్లో పెట్టుకొని అంది పార్వతమ్మ "ఇవాళ చారు బ్రహ్మాండంగా ఉందే అమ్మాయి."

అలా అంటే దానికర్థం సుశీలకు తెలుసు. జాలిగా ఆవిడ మొహం వైపే చూస్తూ విసినకర్రతో విసరసాగింది

చారు అన్నం అయిపోయింది. మళ్ళా అన్నం వడ్డించి చిన్న గిన్నెలో మజ్జిగ తెచ్చింది

"ఇవాళ చారు బాగుందన్నాను కత్తల్లీ! మరోసారి తినాలని బుద్ధి పుడుతోంది ఇవ్వాళ్టికి మజ్జిగొద్దులే. మళ్ళా చారు పొయ్యి"

నిస్సహాయంగా చూసింది సుశీల.

"ఇలా మొండికేస్తే ఎలా అత్తయ్యా? డాక్టరేం చెప్పారు! వేడిచేసే పదార్థాలు ఎక్కువగా తినొద్దని చెప్పలేదూ? రోజూ ఎక్కువగా మజ్జిగన్నం తినమని చెప్పలేదూ!" బతిమాలుతున్న కంఠంతో అంది సుశీల

"ఏది మంచిదో ఏది చెడ్డదో నాకు తెలుసునే తల్లీ! నువ్వింకా బలవంతం చేస్తే ఈ అన్నం కూడా తినడం మానేస్తాను" ధృఢంగా అంది పార్వతమ్మ ఆవిడ పట్టుదల సుశీలకి తెలుసు అందుకే చేసేదిలేక మళ్ళా చారు పోసింది చారు కలుపుకొంటూ ఆజ్ఞాపిస్తున్నట్లు అంది పార్వతమ్మ

'చూడూ! ఆ కాస్త మజ్జిగలోనూ నీళ్ళు కలిపేసి రేపు ఏ మజ్జిగ పులుసో చేస్తే ఊరుకోను ఇవాళ అదంతా పాపకు వెయ్యాల్సిందే!"

అలాగే అన్నట్లు తలూపింది సుశీల. అలా తలూపుతున్నప్పుడు కళ్ళలో నిలిచిన కన్నీటి బొట్లు ఎక్కడ ఆ చిన్న మజ్జిగ గిన్నెలో పడతాయోనని చప్పున మూత పెట్టేసింది, ఆ మూత మీదే రాలాయి టప్‌టప్ మని రెండు బొట్లు

* * *

"ఇక లాభం లేదండీ, నేను కూడా ఏదో విధంగా సంపాదిస్తేకాని సంసారం హాయిగా గడిచేట్టు లేదు" అంది సుశీల రాత్రి గోపాలానికి పక్కమీద దుప్పటి దులిపి పరుస్తూ.

"కుట్టుమిషన్ గురించేగా నువ్వంటున్నది?" అడిగాడు గోపాలం పక్కమీద నడుం వాలుస్తూ

"అవునండీ సంపాదించిన డిప్లొమా ఊరికే పడుంది కుట్టు నేర్చుకొనే రోజుల్లో నా పనిని అందరూ ఎంత మెచ్చుకొనేవారో! ఇప్పుడా విద్యంతా వృధాగా పోతోంది ఇక్కడ దగ్గర్లో ఎవరూ మంచి టైలర్ లేడు కూడానూ అందరూ టెయిలర్ గురించి టవును కెళ్తూ ఎన్ని బాధలు పడుతున్నారో మొన్న పక్కింటి మీనాక్షమ్మ ఏకరువు పెట్టింది, ఫాంట్లు షర్టులతో సహా అన్నీ బాగా కుట్టగలను కదా! ఒక్క కుట్టుమిషన్ పెట్టుకుంటే చాలు హాయిగా నెలకో రెండు వందలైనా కళ్ళజూడొచ్చు" సుశీల గొంతులో ఆశ తళుక్కుమంది

"నాకు తెలుసు సుశీ! పెళ్ళయిన దగ్గర్నుండీ దాని గురించి ఎంత ప్రయత్నిస్తున్నానో నీకూ తెలుసుగా! నా కొచ్చే నాలుగొందలూ ఇంటి ఖర్చులకే బొటా బొటిగా సరిపోతున్నాయి ఇంక మిషన్ గురించి పన్నెండు వందలెక్కడనుంచి తేను పోనీ ఏ బంగారమో కుదువ పెట్టడమో అమ్మడమో చేద్దామన్నా ఇంట్లో చిన్నమెత్తు బంగారం కూడా లేదాయె! పాప పుట్టినప్పుడు సిజేరియన్ ఆపరేషన్‌కు, హాస్పిటల్ ఖర్చులకు అమ్మ మెడలో ఉన్న గొలుసు అమ్మేయవలసొచ్చింది కదా! నీ కున్న ఒక్క గాజుల జత పాపకి సీరియస్ చేసినప్పుడు ఖర్చయిపోయింది ఇక ఏం పెట్టి మిషన్ కొంటాం చెప్పు?"


"పోనీ ఈజీ ఇన్స్టాల్ మెంట్స్‌లో కొంటె?"

"దానికైనా మొదట అయిదువందలు కట్టాలి"

"ప్చ్! మిషన్ గురించి ఎన్ని కలలు గంటున్నానో అంతలా దూరమయి పోతోంది. నాకే సరదాలూ అక్కర్లేదు ఆ మిషన్ మీద ఏవో నాలుగు డబ్బులు సంపాదిస్తే అటు అత్తయ్యకి మంచి మందు లిప్పించవచ్చు, ఇటు పాపకీ మంచి బట్టలవీ కొనొచ్చు. అత్తయ్య అలా రోజంతా మంచం మీద పడుక్కొని ఉంటే నా గుండె తరుక్కుపోతోందండీ! ఆవిడ మళ్ళా లేచి నిండుగా ఇంట్లో తిరుగుతూ ఉంటే నాకు నిశ్చింతగా ఉంటుంది" నేలమీద చాప పరిచి దాని మీద బొంత పరుస్తూ అంది సుశీల.

"ఏం చెయ్యడం మన ఖర్మ ఇలా ఉంది" విసుగ్గా అన్నాడు గోపాలం

"అలా విసుక్కోకండి! అత్తయ్య వింటే బాధ పడతారు. పోనీ ఏవో పి ఎఫ్ లోన్లూ అవీ ఉంటాయిగా!"



సినీతారలు

మీకు నచ్చే నలుగురి తారల సెక్సీ ఫొటోసెట్ 10 రూ. మీరు మెచ్చే ఒక నటి,నటుడి ఫొటోసెట్ 5 రూ. నటీనటుల అడ్రసులుగల డైరీ 2 రూ. కావలసినవారు MO చేయండి.

వై.కె.మూర్తి.


### గ మ ని క

పాఠకులు పడ్డ వంటలే పడితే "ఎప్పుడూ అవే" వంటలా? అంటారు కనుక 'వంటలు' పంపే వారు ఓసారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని—సాధ్యమైనంత క్లుప్తంగా వ్రాయమని మనవి.

సం.





నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్కలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారాచికిత్సకలదు.

"క్యాంపులు" — ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9గం నుండి సాయంత్రం 6—30గం వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హొటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం నుండి రాత్రి 9 గం వరకు

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్,

సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, గుడివాడ-521301 ఫోన్స్. 522 & 540.




GANAPATHI MARKET 11-54-38, GULAB CHAND LANE, SIVALAYAM St; VIJAYAWADA-1

TOURS INFORMATION

83 APRIL నుంచి DEC 83వరకు ప్రతినెల గ్రూపు టూర్స్ ఏర్పాటుచేసినాము

TOUR No.1. 8 DAYS-PENANG-KUALALAMPUR-SINGAPORE-MADRAS
TOUR COST FROM MADRAS AIR FARE Rs 4204/- HOTEL 940/-
LUNCH, DINNER, BREAKFAST Rs 340/- SIGHTSEEING & COACH 450/-
AIRPORT TAX Rs 200 etc.

TOUR No. 2. 11 DAYS-MADRAS-PENANG-BANGKOK-KUALALAMPUR-SINGAPORE-MADRAS
TOUR COST FROM MADRAS... AIR FARE 4557-00
HOTELS 1160-00 SIGHTSEEING ETC 670-00
BRAKEFAST, LUNCH, DINNER 530-00 AIRPORT TAX 200-00

TOUR No3- 9 DAYS TOUR-BY FLIGHT---TRIVENDRAM/COLOMBO/TRIVENDRAM (CEYLON)
COMPLETE TOUR COST FROM TRIVENDRAM Rs 1850-00

వెళ్ళదలచినవారు మా ఆఫీసులో సంప్రదించి Rs. 500/- లు అడ్వాన్సుతో మీ పేరు రిజిష్టరు చేసుకొనవలయును. పాస్ పోర్టు, వీసా ఏర్పాటు చేయుదుము టూరు ఎస్కార్టు వుండును.

EUROPE, UK, & USA TOURS కూడా ఏర్పాటు చేయుదుము.

ఏప్రియల్ 25వ సిలోను విమాన ప్రయాణము ★ మే 26వ సింగపూరు విమాన ప్రయాణము కలవు


## 'వెండి కంచం'

ఫక్కున నవ్వాడు గోపాలం

"ఆ చిన్న కంపెనీలో పీఎఫ్ఫే లేదు ఇక లోన్సు కూడానా! "తుమ్మితే ఊడే ముక్కులాంటి ఉద్యోగం . ఏ క్షణంలో పీకేస్తారో తెలియదు ఉద్యోగం పీకేయకుండా ఉంటే లోన్నిచ్చినంత ఫలం!" విషాదంగా నవ్వుతూ అన్నాడు గోపాలం

"సర్లెండి దాని గురించి అట్టే ఆలోచించి మనసు పాడుచేసుకోకండి ఇంట్లో ఏవైనా అమ్ముకోగలిగిన వస్తువులున్నాయేమో రాత్రి నేను ఆలోచిస్తాను"

* * *

రాత్రి పన్నెండయినా గోపాలానికి నిద్ర పట్టలేదు - మంచంమీద అశాంతిగా దొర్లాడు సుశీల మాటలే ఇంకా మనస్సులో గింగురు మంటున్నాయి పెళ్ళయిన దగ్గర్నుండీ ఈ రోజు వరకు సుశీల ఓ చీర కొనమనిగాని, నగ కొనమని గాని అడగలేదు తాను తెచ్చినది ఆమె చేతిలో పోస్తే దాంతోనే ఎంతో పొదుపుగా సంసారం చేస్తోంది ఈ నాడు సుశీల కోరిన ఆ ఒక్క కోరికా తన గురించి కాదు! కాని ఆ ఒక్క కోరిక్కూడా తీర్చలేని అసమర్థుడు తాను

నిజమే! సుశీల చెప్పినట్లు అమ్మ అలా మంచంలో పడి ఉండటం తాను కూడా చూడలేక పోతున్నాడు కాని ఎలా? డాక్టరు రాసిచ్చిన మందులన్నీ వాడకపోతే అమ్మ ఎక్కువరోజులు బతకదేమో!

అమ్మే లేకపోతే?!


గోపాలం గుండె ఝల్లుమంది. నుదుట చెమట పట్టింది

అమ్మ!. తనకి ఆరేళ్ళప్పుడే తండ్రి పోతే వాళ్ళింట్లోనూ వాళ్ళింట్లోనూ పిండి దంపుతూ, అప్పడాలొత్తుతూ, వాటికి చిన్న పొలమ్మీద వచ్చే కాసిని డబ్బులూ జతపెట్టి తన రక్తం ధారపోసి పెంచిన అమ్మ!

తనని పట్నంలో చదివించడం కోసం ఉన్న కాసింత పొలాన్ని అమ్మేసి పల్లెలోని సుఖాలన్నీ ఒదులుకొని పట్నాని కొచ్చేసిన అమ్మ! తను ఎస్సెల్సీలో ఉండగా ఒక్కసారిగా అన్ని ధరలూ స్కూలు ఫీజులూ పెరిగిపోగా తాను ఒక్కపూట మాత్రమే భోంచేస్తూ, ఆ విషయం తనకి తెలియ

(60వ పేజీ చూడండి)

## మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలం విరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా ఔషధాలచే సంతానవతులయిరి ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం,**

రామాలయం వీధి, తెనాలి—2. | 2వలైను, కేదారేశ్వర పేట, విజయవాడ-3


## కార్టూన్‌లు పంపేవారికి మనవి

కార్టూన్‌లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరు పెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3 అన్న చిరునామాకి టపాలో పంపాలి వీటి పరిశీలనకు కనీసం 6 మంచి 8 వారాలు పట్టవచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు కార్టూన్‌లు 'టపా' లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకునిబాధ్యత వుండదు ప్రత్యేక సంచికలకు కార్టూన్‌లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈకార్టూన్‌లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.

## 'వెండి కంచం'

[10వ పేజీ తరువాయి]

కుండా జాగ్రత్త పడుతూ, తనకి పుస్తకాలూ బట్టలూ లోటు లేకుండా అమర్చిన అమ్మ! తనికి ఆ విషయం తెలసి 'తిండి మానేసి నాకీ చదువు చెప్పించకపోతే నేనమ్మా' అని తల బాదుకొని ఏడిస్తే —

"నా తండ్రి పెద్ద చదువులు చదివి, పెద్ద ఉద్యోగం చేస్తే పంచభక్ష్య పరమాన్నాలతోనే భోంచేస్తా'నని నిండుగా నవ్విన అమ్మ! అటువంటి అమ్మ ఇప్పుడు మంచంలో ఉంటే తాను చేస్తున్నదేమిటి? మందులు కూడా కొనియ్యలేక పోతున్నాడు!

"అసమర్థుడ్ని, ఉత్త అసమర్థుడ్ని" గొణుక్కొన్నాడు

ఎస్సెల్సీ పాసయ్యాక అమ్మ ఎంత మొత్తుకొన్నా వినక ఓ చిన్న ఉద్యోగంలో చేరిపోయాడు ఇప్పటినించీ ఉద్యోగం ఏమిటిరా అని అమ్మ నెత్తి నోరూ బాదుకొన్నా వినక మొండిగా ఆ చిన్న ఉద్యోగంలో చేరిపోయాడు 'ఉద్యోగం చేస్తూనే బియ్యేకి కడతాన్లేమ్మా' అని నచ్చ చెప్పాడు

ఓ బట్టల కొట్లో పద్దులు రాసే ఉద్యోగమది కొట్టువాడు మూట జెప్పే రెండువందల రూపాయిలకీ ఊపిరి తిరగని చాకిరీ ఎలాగో టైపింగ్ లోయర్, హైయర్ అయిందని పించాడు బి ఏ కి కట్టడం మాటటుంచి పుస్తకం పట్టుకొందికే తీరిక లేని పని! టైపింగ్ హైయర్ పాసవగానే ఓ చిన్న ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం దొరకడమే గగన కుసుమమై పోయింది ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో సుశీలతో పెళ్ళి పెళ్ళయిన ఏడాదికే పిల్ల... అప్పటినించి ఆ సంసార ఝంఝూటంలో పడి అలా కొట్టుకుపోతూనే ఉన్నాడు.

* * *

"పిచ్చి సన్నాసులు ఇద్దరికిదరే" అనుకొంది పార్వతమ్మ పక్కమీద అటునించి ఇటు దొర్లుతూ.

ఇంట్లో ఉన్నది ఒక్కటే ఖరీదైన వస్తువు! వెండికంచం! కాని అదో వస్తువు కింద వాళ్ళూ భావించడం లేదు. తానూ భావించడం లేదు అవును అది వస్తువు కాదు.

### అమ్మాయిలూ జాగ్రత్త!

అమ్మాయిలూ జాగ్రత్త!
నవ్విస్తూ ఉంటారు
కవ్వింపు కళతో
కట్టు కథలె చెప్పేరు
జాగ్రత్త! జాగ్రత్త!! జాగ్రత

ప్రేమ అమృత తుల్యం
చల్లనిది తెలుసుకో
ప్రేమ ఉన్న వారినే
మనసిచ్చి నమ్ముకో ॥

కామం విషపూరితం
తేలు కుట్టే వమ్మా
శరీర మాద్యంతం
విషపూరిత మయ్యేను ॥
కామిని నమ్మకు
గండ ముంది కాచుకో
బురద చల్లి పోయేను
మర్మమెరిగి తప్పుకో ॥

— కాణిపాకం లి

అది తన ప్రాణంలో ... తన రక్తంలో ఒక భాగం! అది ఓ కంచం కాదు తన భర్త అనురాగానికీ, ప్రేమకీ ప్రతిరూపం! పెళ్ళయిన కొత్తలో...

కుడికాలు ముందు పెట్టి తాను కాపురానికొచ్చిన మొదటిరోజు! తనవెంట మరెవ్వరూ రాలేదు భర్తని పెంచుకొన్న ఆయన మేనమామగారింట్లో ఆయనతో బాటు మూడురోజులు గడిపి ఆ ఇంటికి వచ్చేసింది ఆయనో పాటు. ఇంట్లో తాను, ఆయనా ఇద్దరే ఉన్నారు

మధ్యాహ్నం ఆయనకా వెండికంచంలో భోజనం వడ్డించి తాను తలుపు కానుకొని నిల్చొంది

"ఇదుగో పారూ! నా కొక్కడికే ఇలా వడ్డించేసి నువ్వుహాయిగా అలా నిల్చొంటె నేను అన్నం తినను తెలుసా!" ఆయన చిలిపిగా అన్నారు.

తాను సిగ్గుపడుతూనే మరోకంచం తెచ్చి ఆ కంచం పక్కన వేసింది.

"అలా ఇంకో కంచం వేసుకొంటె కుదరదమ్మోయ్! ఇంట్లో మనిద్దరమే! ఇకనించి ఒకే కంచం . ఒకే .."

"పోండి" అంది తాను చిరుకోపంగా ఆయన మాట పూర్తి కాకుండానే ఆ రోజు ఆయనతో బాటు అదే కంచంలో తింటే కాని ఊరుకోలేదు. అన్నం తింటూనే తమ కుటుంబ విషయాలు ఎన్నెన్నో చెప్పారు.

"పారూ! చిన్నప్పుడే అమ్మనీ, నాన్ననీ పోగొట్టుకొన్నాను మామయ్య ఇంట్లో ఆప్యాయతంటే ఏమిటో తెలియకుండా పెరిగాను ఇకనించీ నాకు నువ్వూ, నీకు నేనూ.. మనిద్దరమే ఒకరికొకరం అన్నీనూ— మరి నన్నెలా చూసుకొంటావో! నన్ను నీ చేతుల్లో పెట్టేసుకొంటున్నాను" తనలో అనురాగం పెల్లుబకగా కొత్త పెళ్లి కూతుర్నన్న విషయం కూడా మర్చిపోయి అన్నం తింటూనే ఎడంచేత్తో ఆయన తలని గుండెల కదుముకొంది అంతే! ఆ రోజు నించి ఇద్దరూ వేరువేరు కంచాల్లో తిన్లేదు. ఆయన తిననియ్యలేదు!

ఆ తర్వాత ఎన్నో పగళ్లు ఎన్నో రాత్రులు ఇద్దరూ ఆ కచంలోనే తింటూ ... అలా తింటూనే ఎదిగే బాబుకి గోరు ముద్దలు తినిపిస్తూ

అలా తింటూనే ఎన్నో కష్టాలనీ, కన్నీళ్లనీ, ఆనందాల్ని, అనురాగాల్ని ఒకరి కొకరు పంచుకొంటూ ..

ఆరేళ్లు ఆరుక్షణాల్లా గడిపేశారు.

ఏదో ఏదు విధి తన పాలిట పామై తన జీవితాన్నే కాటేసింది పొలానికెళ్లిన ఆయన పాము కాటు వేయగా ఇంటిక్కూడా తిరిగి రాకుండా అక్కడి కక్కడే మరణించారు!

ఆయన పోయాక నాలుగు రోజులు తాను తిండి, మంచినీళ్ళు కూడా ముట్టక ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి పోగా అయిదోరోజు ఎవరో ఆ వెండి కంచంలో ఇంత మజ్జిగన్నం కలిపి తెచ్చారు. బలవంతంగా తినిపించ బోయారు.

"ఒద్దు నాకీ అన్నమొద్దు! ఆయన తిరకుండా ఒక్కరోజు కూడా నేనీ కంచంలో తినలేదు తీసుకుపొండి ఆ కాటేసిన పాము విషాన్నే కాస్త ఈ పళ్లెంలో పోసి తీసుకు రండి! హాయిగా తాగేసి ఆయన దగ్గరికే వెళ్ళిపోతాను" అంది తాను భోరున ఏడుస్తూ ఆ పళ్ళెన్ని దూరంగా తోసేస్తూ—దూరంగా తోసేసిన పళ్లెంలోంచి ఆయన కళ్లు తీక్షణంగా చూస్తున్నట్లనిపించింది.

"నువ్వలా మూర్ఖంగా ప్రవర్తిస్తే ఎలా పారూ! నాకు ప్రతిరూపం మన బాబు ఉన్నాడు కదా! వాడికి అన్యాయం చేసేస్తావా? నే నెక్కడికి పోతాను! నీ గుండెల్లోనే ఉంటాను. నువ్వీ కంచంలో తిన్నప్పుడల్లా నీ అనుభూతుల్ని పంచుకొంటాను అలా వెర్రివాన్లా చూస్తూనే గబగబా తినేసింది. ఆ రోజే కాదు ఆ రోజు నించి ఈ రోజు దాకా భోజనం చేస్తున్న ప్రతిసారీ ఆ కంచం లోంచి ఆయన తన వైపు ఆప్యాయంగా చూస్తున్నట్లే ఉంటుంది. అలా చూస్తూనే తన అనుభూతులన్నీ పంచుకొన్నట్లే ఉంటుంది

కాని ఇప్పుడు?

ఇంట్లో డబ్బుకి కటకటగా ఉన్నప్పుడు .. ఆ కంచం అమ్మడం వల్ల ఇంటి పరిస్థితులు బాగయ్యే అవకాశాలున్నప్పుడు. కేవలం తన స్వార్థం కోసం దాన్ని అట్టే పెట్టేసుకోడమా!

రేపోమాపో రాలిపోబోయే పండుటాకు తాను అందమైన భవిష్యత్తంతా ముందున్న వాళు వారిద్దరూ తన అనుభూతి గురించి వాళ్ళ భవిష్యత్తుని బలి పెట్టడమా?

ఏమిటి తన కర్తవ్యం? అర్ధరాత్రయ్యే సరికి పార్వతమ్మ ఓ నిర్ణయాని కొచ్చింది

* * *

నీరసంగా బంగారం కొట్టు మెట్టు దిగాడు గోపాలం. వంద తులాల వెండికంచం అమ్మగా వచ్చిన డబ్బు జేబులో వంద కిలోల బరువుగా తోస్తోంది

ఎలాగైనా ఈ రోజు ఆ కంచం అమ్మేసి వచ్చిన డబ్బుతో కుట్టుమిషను కొనేయమని అమ్మ ఎందుకంత మొండి కేసిందో అతని కర్థం కాలేదు.

వెండికంచం తీసుకొని పదిహేను వంద లిచ్చాడు శెట్టి.

జీవితమంతా కలిసి కలబోసుకొన్న అనుభూతుల ఖరీదు పదిహేను వందలు! రక్తంలో రక్తం ప్రాణంలో ప్రాణం అయి బతికిన రెండు హృదయాల ప్రేమ ఖరీదు పదిహేను వందలు! ఎన్నో కష్టాలనీ, కన్నీళ్ళనీ, ఆనంద భాష్పాలనీ తనలో కరిగించు కొన్న ఆ వెండికంచం ఖరీదు 1500!

జేబులోని డబ్బుతో తల్లికి పళ్ళూ, టానిక్కులూ, మందులూ కొని సాయంత్రం మిషన్ కొనచ్చులెమ్మని ఇంటికి బయల్దేరాడు గోపాలం

* * *


ఇంటికి అల్లంత దూరంలో ఉండగానే ఇంటిముందరి గుంపునిచూసి గోపాలం గుండె గుభిల్లు మంది. అప్రయత్నంగానే చేతిలోని సంచీ జారిపోయింది సంచిలోని పళ్ళన్నీ చెల్లాచెదురై పోయాయి మందు సీసాలు పగిలి మందులు మట్టిలో ఇంకి పోయాయి. దడదడలాడే గుండెతో ఇంట్లో కడుగు పెట్టాడు గోపాలం

"ఏమండీ!" ఇంట్లోంచి పరిగెత్తుకు వొచ్చి చుట్టుకుపోయింది సుశీల.

వీధరుగు మీద అమ్మ! మెడ వరకు తెల్లటి దుప్పటీ కప్పుకొని తండ్రిని చేరుకొన్నానన్న నిశ్చింతతో ఆకాశం వైపు చూస్తూ— భోరుమంటూ అమ్మ కాళ్ళమీద వాలిపోయాడు.

అరగంట తర్వాత ఇద్దరికీ దుఃఖపు ఉధృతం కాస్త తగ్గాక ఎక్కిళ్ళ మధ్య చెప్పింది సుశీల.

"ఏమండీ, కంచం తీసుకొని మీరు బజారుకి వెళ్లారుగా! అత్తయ్యగారికి భోజనానికి టైమైన వెంటనే మామూలు గానే భోజనానికి రమ్మని పిలిచాను. ఇవాళ



## గ మ ని క

వ్యక్తుల పేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరు పైన లేదా కార్డు పైన ఉదహరిస్తూ, సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520 003 అన్న చిరునామాకి పంపండి.

సం.


డా॥ పి. వి. కె. రావ్, B. A.

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరం లేదు హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్, టబి రోడ్, తెనాలి.


ఫోన్ 3700 & 4010


## తడిగుడ్డ - ఆకురాయి

ఊరకే పొగిడేవాడు —
తడిగుడ్డతో గొంతు కోసేవాడు !

అణువణువునా విమర్శించేవాడు —
ఆకురాయిలో సాన పట్టేవాడు !!

— దొడ్లంకి వెంకట్రావ్

రు. 100 ఆదా చేయండి

30 రోజుల ట్రైల్ ఉచిత భారత దేశంలో ప్రప్రథమం

అత్యంత సుందరమైన సరికొత్త టు-ఇన్-వన్ స్టీరియో 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ ప్రత్యేక ఎల్ ఇ డి & ఎ/సి సాకెట్లతో సహా రూ 280/- విలువైనది అన్ని పన్నులతో చేరి రు 180 మాత్రమే డిపాజిట్ అవసరంలేదు వి పి పి ద్వారా ప్రత్యేకావం పట్టణానికి పంపగలుగుతుంది. రెండేండ్ల గ్యారంటీ. విరామ సమయమునందు నెలకు రు 500 నుండి 1000 వరకు సంపాదించుటకు స్కీము కూడ గలదు ఇంకను రు 20,000 విలువగల బహుమతులు పొందండి

మీ అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయండి నేడే టా ఆర్డరు పంపండి

MAHARAJA ELECTRONIC (WAP)

D.49 Arjun nagar S J Enclave New Delhi 29



అలసిసొలసిన హృదయాలకి నవనీతం

యద్దనపూడి సులోచనారాణి 'జలపాతం'

ఈనవలను సీరియల్‌గా మీకిస్తూ స్వాతి

ఏప్రిల్ 83 సంచిక విడుదలైనదీ-విడుదలైనదీ.


## 'వెండి కంచం'

ఆకలి లేదమ్మా, అజీర్తి చేసిందమ్మా అంటూ ఏవేవో సాకులు చెప్పి తప్పించుకో జూశారు. నేనే బలవంతంగా వంటింట్లోకి లాక్కొచ్చి మన కంచు కంచంలో అన్నం వడ్డించాను. అన్నం కలుపుకొని ఎలాగో బలవంతంగా ఎత్తినట్టు చెయ్యెత్తి ముద్ద నోట్లో పెట్టుకొన్నారు అంతే!

"ఏమండీ అలా కోపంగా చూడకండీ! మీరు పక్కన లేకుండా నేను తిండెలా తింటానను కొన్నారండీ! అలా వెళ్ళిపోకండి" అని వెక్కి వెక్కి ఏడవడం మొదలెట్టారు. నోట్లో అన్నముందిగా! పలమారింది .... ఉక్కిరిబిక్కిరయి పోయారు. నేను గాభరా పడి చల్లటి నీళ్ళు తేడానికి వాకిట్లోకి పరిగెత్తాను నేనలా వెళ్ళగానే రెండు ఎక్కిళ్ళ శబ్దం వినిపించింది పరిగెత్తుకు వొచ్చేసరికి ఆవిడ పీట పక్కన పడిపోయి ఉన్నారు ఆ తర్వాత . ఆ తర్వాత .." చెప్పలేనట్టు సుశీల భోరుమంది

* * *

"బాబూ!" మోకాళ్ళలో తల దాచుకొని నిర్జీవంగా కూర్చొన్న గోపాలం తలెత్తాడు

ఆ రోజుతో పదకొండు రోజుల కర్మకాండ పూర్తయింది కర్మకాండ జరిపించిన బ్రాహ్మణుడు ఎదురుగా నిల్చొని ఉన్నాడు.

'ఓహో మీకు డబ్బులియ్యాలి కదూ!' జేబులోంచి వందరూపాయల నోటు తీసి అందించాడు. బ్రాహ్మడు నిష్క్రమించాడు

అది పదిహేను వందల రూపాయల్లో ఆఖరి నోటు!

గోపాలం తేలిగ్గా నిశ్వసించాడు కళ్ళు తుడుచుకొంటూ! ★